పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# సౌందర్యము కలిగి వివేకములేని రాజు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Lyn Doerksen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

ఇశ్రాయేలీయులకు
న్యాయాధిపతిగా ఉన్న
సమూయేలు వృద్ధుడైనపుడు తన
కుమారులను న్యాయాధిపతులుగా
నియమించాడు. కాని వారు
ధనాపేక్షతో లంచములు
పుచ్చుకొని న్యాయమును
త్రిప్పివేశారు.



వీరి దుష్టత్వమును బట్టి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఏదికావాలన్నా వారు ప్రజలదగ్గర లంచములు తీసుకొని పనులు చేసేవారు.



ఒక రోజున ఇశ్రాయేలీయుల పెద్దలందరూ సమూయేలు వద్దకు వచ్చి ఆ విషయాలను తెలియజేశారు.



వారు సమూయేలుతో నీవలె నీకుమారులు మంచి ప్రవర్తన కలిగినవారు కారు కనుక సకల జనుల మర్యాద చొప్పున న్యాయము తీర్చుటకు "మాకొక రాజును నియమించమని" అడిగారు.





వారి మాటలకు సమూయేలుకు కోపము వచ్చింది. వారికి సర్వశక్తిమంతుడైన దేవుడే రాజుగా  ఉండగా ఒక రాజును మాకు నియమింపమని అడుగుతున్నారు. ఆయన వారిని ఐగుప్తు బానిసత్వమునుండి విడిపించి, సముద్రమును రెండుగా చీల్చి కాపాడాడు.



తాను వాగ్దానము
చేసిన దేశమును
ఆయన వారికి
అనుగ్రహించాడు.

సమూయేలు దేవునికి ప్రార్థించగా దేవుడు సమూయేలుతో-"వారు నిన్ను విసర్జింపలేదు గాని తమ్ము ను ఏలకుండ నన్నే విసర్జించి అన్య దేవతలను పూజించి తాము చేయుచువచ్చిన పనులను జరిగించుచున్నారు గనుక వారు చెప్పిన మాట ప్రకారము వారికొక రాజును నియమించుము" అని చెప్పాడు.





తమ్మును ఏలబోవు రాజు
ఎలా ఉంటాడో ప్రజలకు
తెలియజేయమని
దేవుడు సమూయేలుకు
చెప్పాడు. అప్పుడు
సమూయేలు
ఇశ్రాయేలీయులతో-
మిమ్మును ఏలబోవు
రాజు ఎట్టివాడనగా
అతడు మీ ధనమును
దోచుకుంటాడు, ...



... మీ పొలములలోను
మీ ద్రాక్షతోటలలోను
శ్రేష్ఠమైనవాటిని
తనకొరకు
తీసికొంటాడు, మీ
కుమారులను తన
సైన్యములో
ఉంచుకుంటాడు, మీ
కుమార్తెలను పనివారిగా
పెట్టుకొంటాడు అని
వారితో చెప్పాడు.




అయినను వారు
సమూయేలు మాటను
వినక మాకు రాజును
నియమింపమని
అడిగారు.



దేవుడు సమూయేలును సౌలు
అను బహు సౌందర్యముగల ఒక
యౌవనుని దగ్గరకు నడిపించాడు.
అతడు చాలా ఎత్తయినవాడు
మరియు సిగ్గరి. సమూయేలు
సౌలును చూచినపుడు దేవుడు
సమూయేలుతో-"నా ప్రజలను
ఏలబోవు రాజు ఇతడే"
అని చెప్పాడు.



సమూయేలు దేవునికి మాటకు
విధేయత చూపి సౌలును
రాజుగా అభిషేకించాడు.
సమూయేలు సౌలును ప్రజలకు
చూపించగా జనులందరూ
బొబ్బలు పెట్టుచు-రాజు
చిరంజీవి యగుగాక అని
కేకలు వేశారు.

వెంటనే సౌలుకు గొప్ప పరీక్ష ఎదురైనది. అమ్మోనీయులు ఇశ్రాయేలు పట్టణమును చుట్టిముట్టి వారితో మీఅందరి కన్నులు ఊడదీస్తా మని ఇశ్రాయేలీయులను హేళన చేశారు. ఎంతటి దుర్మార్గమైన ఆలోచన!



ఈ వర్తమానము సౌలుకు చేరగానే సౌలు తన సైన్యముతో యుద్ధమునకు సిద్ధమయ్యాడు.





యుద్ధములో సౌలు
అమ్మోనీయులను
ఓడించి
ఇశ్రాయేలీయులను
కాపాడాడు. ఈ
దినమున "దేవుడు
మనకు రక్షణ
కలుగజేశాడని ప్రజలతో
చెప్పి సౌలు దేవుని
మహిమపరచాడు."

ఆ దినమున దేవుడు సౌలుకు గొప్ప విజయాన్ని అనుగ్రహించాడు. కాని తరువాత సౌలు దేవునికి విధేయత చూపలేదు. ఫిలిష్తీయులు యుద్ధమునకు వచ్చినపుడు సౌలు దేవుని అనుమతి లేకుండా దహనబలి అర్పించాడు.



దహనబలిని సమూయేలు మాత్రమే అర్పించాలి, సమూయేలు వచ్చేంతవరకు వేచియుండాలని సౌలుకు తెలుసు. కాని సౌలు అవివేకముతో దేవునికి అవిధేయత చూపి తానే దహనబలిని అర్పించాడు.



సమూయేలు వచ్చినపుడు అతడు సౌలుతో నీ దేవుడైన యెహోవా నీకిచ్చిన ఆజ్ఞను గైకొనక నీవు అవివేకపు పని చేసితివి కనుక నీ రాజ్యము నిలువదు" అని చెప్పాడు.



తాను చేసినపని సౌలుకు చిన్న తప్పుగా కనిపించిఉండవచ్చు. కాని అతడు దేవునికి అవిధేయత చూపి చాలా పెద్ద తప్పు చేశాడు.



ఒక దినమున దేవుడు సౌలుతో దుష్టులైన అమాలేకీయులను పూర్తిగా నాశనము చేయమని ఆజ్ఞ ఇచ్చాడు, కాని సౌలు అమాలేకీయుల రాజైన అగగును బ్రదుకనిచ్చాడు.



సౌలు గొఱ్ఱెలలో మరియు పశువులలో
శ్రేష్ఠమైన వాటిని చంపకుండ
ఉండనిచ్చి, వీటిని దేవునికి బలులను
అర్పించుటకు ఉండనిచ్చానని
సమూయేలుతో చెప్పాడు.





అప్పుడు సమూయేలు సౌలుతో-
"బలులు అర్పించుట కంటె
ఆజ్ఞను గైకొనుట శ్రేష్ఠము, నీవు
దేవుని ఆజ్ఞను విసర్జించితివి
గనుక నీవు రాజుగా
ఉండకుండ దేవుడు నిన్ను
విసర్జించియున్నాడు" అని
చెప్పాడు.



అప్పుడు సౌలు సమూయేలుతో నేను పాపము చేశానని చెప్పి తన గురించి దేవునికి ప్రార్థించమని వేడుకొన్నాడు. కాని అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. దేవునికి విధేయత చూపనందున తన మిగిలిన జీవితకాలమంతా సౌలు సంతోషములేకుండా గడిపాడు.

సౌందర్యము కలిగి వివేకములేని రాజు

ఈ కథను మనము బైబిలులో

1 సమూయేలు 8-16 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.